క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



వేల్పూర్: రామన్నపేట్ గ్రామంలో ఎనిమిది మంది బాధితులకు శుక్రవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి ముత్యాల సునీల్‌కుమార్ చొరవతో సీఎంఆర్ ఎఫ్ చెక్కులు మంజూరైనట్లు పేర్కొన్నారు.

మోర్తాడ్, ఏర్గట్ల, భీమ్‌గల్ పరిధిలో..

మోర్తాడ్: మోర్తాడ్, ఏర్గట్ల, భీమ్‌గల్ మండలాల్లోని వివిధ గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఎవరైనా పర్సంటేజీలు అడిగితే తమ దృష్టికి తీసుకరావాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు.

విద్యార్థులకు నోట్ బుక్కులు..

నందిపేట్(ఆర్మూర్): లక్కంపల్లిలో శుక్రవారం విద్యార్థులకు నోట్‌బుక్కులను పంపిణీ చేశారు. లక్కంపల్లి గ్రామానికి చెందిన ఒర్క మహేష్ సంవత్సరం క్రితం మృతి చెందారు. శుక్రవారం నాటికి మహేష్ చనిపోయి సంవత్సరం కావడంతో తోటి మిత్రులు ఆయన జ్ఞాపకార్థం నోట్ బుక్కులను పంపిణీ చేసి ఉదారతను చాటుకున్నారు. మాజీ ఎంపీటీసీ బోజన్న, పోతన్న, నరేష్, చింటూ, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు..

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలోని మిర్జాపూర్ ప్రాథమిక పాఠశాలలో పేద, అనాథ పిల్లలకు శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన అన్వస అనే కంపెనీ దుస్తులు అందచేసింది. వీటిని కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ శ్రీనివాస్ రావ్, చిన్నారులకు పంపిణీ చేశారు. ఇక్కడి పరిస్థితులను కొత్తపల్లి రమేష్ అనే రిటైర్డ్ టీచర్ అన్వస కంపెనీ దృష్టికి తీసుకెళ్లడంతో వారు దుస్తులు సరాఫరా చేసినట్టు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. గతంలో స్కూల్ బ్యాగులు కూడా ఇచ్చినట్టు వారు వెల్లడించారు.

కోటగిరికి నిధులు మంజూరు



రుద్రూర్: కోటగిరి మండలంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు కోటగిరి మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ వెల్లడించారు. శుక్రవారం ఆయన నిధుల వివరాలను వెల్లడించారు. కోటగిరి బస్టాండు నిర్మాణానికి రూ.15 లక్షలు, మిర్జాపూర్‌లో పాఠశాల భవన నిర్మాణానికి రూ.12 లక్షలు, కోటగిరిలో ప్రాథమిక పాఠశాల అదనపు గదులకు రూ.24 లక్షలు, జిల్లా పరిషత్ హైస్కూల్లో మరమ్మతులకు రూ.10 లక్షలు మంజూరు చేయించినట్లు మనోహర్ వెల్లడించారు.

ఫిజియోథెరపి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఆర్మూర్: సెరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహిస్తున్న ఉచిత ఫిజియోథెరపి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్మూర్ మండల విద్యాధికారి రాజగంగారాం సూచించారు. ఆర్మూర్ పట్టణంలోని భవిత కేంద్రంలో దివ్యాంగులైన విద్యార్థుల కోసం సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ వైద్య శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. టీచర్లు కిషన్, సురేష్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ అలేఖ్య, ఆపరేటర్ రఘు, సీజీవీ లావణ్య పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

బోధన్‌రూరల్: పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో శుక్రవారం దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో ఆలయ హుండీని లెక్కించారు. జూలై 22 నుంచి శుక్రవారం (13-09-2024) వరకు రూ.86,653లు ఆదాయం వచ్చినట్లు ఈవో రవీందర్ గుప్తా తెలిపారు. దేవదాయధర్మదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కమల, జూనియర్ అసిస్టెంట్ రాములు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

కుక్కల బారి నుంచి కాపాడాలి

నందిపేట్(ఆర్మూర్): వీధి కుక్కల బారి నుంచి ప్రజలను రక్షించాలని కోరుతూ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో డీఎల్‌పీవో శివకృష్ణ, ఎంపీవో లక్ష్మీ ప్రసాద్‌లకు వినతిపత్రం అందజేశారు. వీధి కుక్కలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు.

కౌమారదశపై విద్యార్థులకు అవగాహన

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ తెలుగు మీడియం ప్రభుత్వం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రతినిధులు శుక్రవారం కౌమారదశలో వచ్చే మార్పులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు విజయ్ కుమార్, సుజాత మాట్లాడుతూ.. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, హెచ్‌ఐవీ వ్యాధిపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకటరమణ చారి, రాజ్ కుమార్, అంగన్వాడీ టీచర్ తార, ఏఎన్‌ఎం స్వర్ణలత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కలుషితమవుతున్న 'భగీరథ' నీరు

- తాగలేమంటున్న ఆర్మూర్ పుర ప్రజలు
- పట్టించుకోని అధికారులు

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలో కొన్ని రోజులుగా రంగుమారిన తాగునీరు సరఫరా అవుతోంది. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. 15 రోజులుగా ఈ సమస్య ఉన్నప్పటికి అధికారులు వాటిపై దృష్టిసారించడం లేదు. పుర ప్రజలు మున్సిపల్ అధికారులకు, పాలకులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. పట్టణంలోని అన్ని వార్డులలో రంగు మారిన నీరు సరఫరా అవుతుంది. పోచంపాడు ప్రాజెక్టు నుంచి జలాల్‌పూర్‌లో ఫిల్టర్ అయిన తరువాత మిషన్ భగీరథ ట్యాంక్‌లో నుంచి ఇంటింటికి పైపులైన్ల ద్వారా ఈ నీరు సరఫరా అవుతుంది. పుర ప్రజలు చాలా మంది జ్వరాలతో ప్రభుత్వ ఆస్పత్రి చుట్టూ తిరుగుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



ఆర్మూర్ పట్టణంలో సరఫరా అవుతున్న తాగు నీరు

కొత్త నీరు రావడంతోనే సమస్య



వర్షాలకు కొత్తనీరు వచ్చి చేరడంతోనే మిషన్ భగీరథ నీటి రంగు మారింది. క్లోరినేషన్ చేసి నీటిని సరఫరా చేస్తున్నాం. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

– రాజు, మున్సిపల్ కమిషనర్, ఆర్మూర్

సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదే

బోధన్: భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలదేనని ఏఐఎఫ్‌డీడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంభం సుకన్య అన్నారు. ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఈ నెల 10 నుంచి 17 వరకు నిర్వహించాలని పిలుపు నిచ్చింది. ఇందులో భాగంగా శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ ప్రాంతంలో గల తాలూకా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో వారోత్సవ సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆనాటి సాయుధ పోరాట స్ఫూర్తి భావితరానికి అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏఐఎఫ్‌డీడబ్ల్యూ రాష్ట్ర ప్రతినిధి శివాని, నాయకులు కర్రోళ్ల శ్రీనివాస్, మైత్రి రాజశేఖర్, ఎండీ మోసిన్, సంతోష్, రవి, సంగీత, ఉషాబాయి, ఆశ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐఎఫ్‌డీడబ్ల్యూ నేత సుకన్య

ఘనంగా హిందీ భాష దినోత్సవం

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ భాష హిందీ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం, ఉపన్యాస, కవితల పోటీలు నిర్వహించి.. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి అభినందించారు. 1949 సెప్టెంబర్ 14న హిందీ భాషను జాతీయ భాషగా రాజ్యాంగ సమితి ఆ మోదించిందని హెచ్‌ఎం సురేశ్ కుమార్ తెలిపారు. ఉపాధ్యాయులు మహేశ్, గంగారెడ్డి, వెంకటరమణ, అశోక్, మంజుల రాణి, సాయికుమార్ ఉన్నారు.

సుంకెట్ పాఠశాలలో..

మోర్తాడ్: సుంకెట్ ఉన్నత పాఠశాలలో హిందీ భాషా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పెద్ది సంతోష్‌కుమార్, హిందీ ఉపాధ్యాయుడు జగదీశ్వర్‌లు మాట్లాడుతూ.. 1949లో రాజ్యాంగ సవరణ ద్వారా హిందీ భాషా దినోత్సవం జరపాలని నిర్ణయించారని తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



బహుమతి అందజేస్తున్న ఉపాధ్యాయులు

లంబోదరుడికి ప్రత్యేక పూజలు



జాడీజమాల్‌పూర్‌లో రైతు మిత్ర గణేష్ మండలిని దర్శించుకున్న నాయకులు



నీలాలో నృత్యాలు చేస్తున్న యువకులు

బోధన్: సాలూర మండలం జాడీజమాల్‌పూర్‌లోని రైతు మిత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం మండపంలో వినాయకుడికి పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. పీఆర్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఇల్తెపు శంకర్, ఏ ఎంసీ మాజీ చైర్మన్ వీఆర్ దేశాయ్, డీసీసీబీ డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి, బీఆర్‌ఎస్ నేత నర్సయ్య పాల్గొన్నారు.

నీలా, కల్యాపూర్‌లలో గణేశ్ శోభాయాత్ర

రెంజల్ (బోధన్): మండలంలోని నీలా, కల్యాపూర్ గ్రామాల్లో శుక్రవారం గణేశ్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభమైంది. సున్నితమైన నీలా గ్రామంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు ఐదుగురు ఎస్సైలతో పాటు ప్రత్యేక పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. యువతీయువకులు నత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. గ్రామ పెద్దలు శోభాయాత్రలో పాల్గొని సమన్వయం చేశారు. గ్రామాల్లోని ప్రధాన వీధుల మీదుగా శోభాయాత్ర సాగింది.

లక్ష్మీనారాయణ మందిరంలో కుంకుమార్చన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని చిన్నాబజార్ లక్ష్మీనారాయణ మందిరంలో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ప్రతి రోజూ వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు క్షత్రియ సమాజ్ సభ్యులు తెలిపారు. శుక్రవారం బాసర ఆలయానికి చెందిన పవన్ శర్మ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించిన కుంకుమార్చనలో సుమారు 150 మంది మహిళలు పాల్గొని పూజలు చేపట్టారు.

ఏచూరి మరణం తీరని లోటు



ఆర్మూర్‌లో నివాళులర్పిస్తున్న సీపీఎం నేతలు



బోధన్‌లో నివాళులర్పిస్తున్న వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు

తెలుగు మూలాలున్న సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరీ మరణం విప్లవ ఉద్యమానికి తీరని లోటని వామపక్ష పార్టీ నాయకులు అన్నారు. సీతారాం ఏచూరీ అనారోగ్యంతో గురువారం మరణించడంతో శుక్రవారం జిల్లాలో పలుచోట్ల ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. – సాక్షి నెట్‌వర్క్



వర్నిలో..



రుద్రూర్‌లో.. సీపీఐ నాయకులు

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఆలూర్ విద్యార్థి



అభినందిస్తున్న హెచ్‌ఎం

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ సాత్విక్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం మేస నరేందర్ శుక్రవారం తెలిపారు. పెర్కిట్‌లో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీల్లో సాత్విక్ అద్భుత ప్రతిభతో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం తెలిపారు. వరంగల్ జిల్లాలో ఈ నెల 14 నుంచి 16 వరకు నిర్వహించే 38వ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో విద్యార్థి పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థిని అభినందించారు.

కల్లెడి విద్యార్థి..

మాక్లూర్: జిల్లా సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ సెలక్షన్‌లో ప్రతిభ కనబరిచిన కల్లెడ హైస్కూల్‌కు చెందిన బండారి హరికుమార్‌ను, పీడీ పింజ సురేందర్‌ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామోజీ నాగరాజు, ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఎంపికపై వీడీసీ సభ్యులు, గ్రామ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు కృషి



వేల్పూర్: పడగల్‌లో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పడగల్ గ్రామస్తుల కోరికపై డ్రెయినేజీలు, సీసీ రోడ్లు నిర్మించాల్సిన ప్రాంతాలను పరిశీలించారు. సుమారు రూ.53 లక్షలతో డ్రెయినేజీలు, సీసీ రోడ్లు నిర్మించడానికి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

ఆయిల్ బాల్స్‌తో దోమల నివారణ

ఆర్మూర్: మురికి కాలువలు, నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం వల్ల దోమలు, వాటి లార్వా నశిస్తాయని రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఖాందేశ్ శ్రీనివాస్ తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని జిరాయత్ నగర్, సంతోష్ నగర్ కాలనీల్లో సంస్థ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యాన్ని స్థానికులకు వివరించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షుడు జిందమ్ నరహరి, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన మిమిక్రీ కళాప్రదర్శన

మోర్తాడ్: వినాయక నవరాత్రులలో భాగంగా శుక్రవారం పోచంపాడ్‌లోని జల విద్యుత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన మిమిక్రీ కళాకారుని ప్రదర్శన అందరిని అలరించింది. మిమిక్రీ కళాకారుడు శంకర్ మాట్లాడే బొమ్మతో చిన్నారులు, పెద్దలను నవ్వించారు. ఆయనను జల విద్యుత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో సన్మానించారు. మండలి చైర్మన్ జె.శ్రీనివాస్, కన్వీనర్ ప్రవీణ్, సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌జీటీయూ కార్యవర్గం

మోర్తాడ్: భీమ్‌గల్ మండల ఎస్‌జీటీయూ కార్యవర్గాన్ని శుక్రవారం ఎంపిక చేశారు. ఎస్‌జీటీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసమే ఈ యూనియన్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లా కన్వీనర్ వెంకట రమణ, కో కన్వీనర్ గంగాప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షుడిగా పుప్పాల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులుగా లింబగిరి వెంకట నర్సయ్య, ప్రదీప్ రాజు, ప్రధాన కార్యదర్శిగా గట్ల హరీష్‌కుమార్, కోశాధికారిగా ఆర్ ప్రదీప్, మహిళా అధ్యక్షురాలిగా లింబగిరి మంజుల, కార్యదర్శిగా శైలజ, సభ్యులుగా దినేష్, వినోద్‌లను ఎంపిక చేసినట్లు తెలిపారు.

గొట్టుముక్కల పంచాయతీ తనిఖీ

మాక్లూర్: గొట్టుముక్కల పంచాయతీని శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్‌లు సందర్శించారు. తనిఖీలు చేసి వివరాలు తెలుసుకున్నారు.

ఆలూర్ హెచ్‌ఎం నరేందర్‌కు సన్మానం



సన్మానిస్తున్న ఆలూర్ గ్రామ నాయకులు

పెర్కిట్(ఆర్మూర్): ఇటీవల రాష్ట్ర ఉత్తమ గెజిటెడ్ హెచ్‌ఎంగా అవార్డు అందుకున్న ఆలూర్ హెచ్‌ఎం నరేందర్‌ను స్థానిక నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆలూరు పాఠశాల అభివృద్ధికి హెచ్‌ఎం నరేందర్ సేవలను కొనియాడారు. కాంగ్రెస్ ఆలూర్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, నాయకులు ములాకిడి శ్రీ నివాస్, బీజేపీ నేత విజయ భారతి, వై మల్లారెడ్డి, గంగా రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు నలిమెల మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు..

బోధన్: చిన్నమావంది గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లిన, కొత్తగా బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులను చిన్నమావంది గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. శాలువా, పూలమాలలతో సన్మానించారు. గ్రామ పెద్దలు రాములు, సాయిలు, రాజు, మనోహర్, శివ, రాజలింగం పాల్గొన్నారు.

ఎడపల్లిలో..

ఎడపల్లి(బోధన్): ఏఆర్పీ క్యాంపు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం బదిలీపై వెళ్తున్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను గ్రామస్తులు, విద్యార్థులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టంతో చదవాలని సూచించారు.

నూతన సర్వేయర్‌కు..

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ తహసీల్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్మూర్ మండల సర్వేయర్ రత్నాకర్‌ను పలువురు మార్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. రాష్ట్ర మత్స్య శాఖ మాజీ డైరెక్టర్ బట్టు నరేందర్, పెర్కిట్ సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్ సొన్న చిన్న నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు ముసాయిదా జాబితా ప్రదర్శన

డొంకేశ్వర్(ఆర్మూర్): ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఓటరు ముసాయిదా జాబితాను ప్రదర్శించారు. పంచాయతీ కార్యదర్శులు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నోటీసు బోర్డులపై జాబితాను ఉంచి ప్రజలకు సమాచారం అందించారు. ఈ నెల 14 నుంచి 21 వరకు ఓటరు జాబితాపై అభ్యంతరాలు, చేర్పులు మార్పులు చేసుకోవచ్చని ఎంపీడీవో శ్రీనివాస్ రావు తెలిపారు.

కమ్మర్‌పల్లి: పంచాయతీ ఎన్నికలకు సంబంధించి వార్డుల వారీగా ఓటరు జాబితాను శుక్రవారం అధికారులు ప్రదర్శించారు. ఎంపీడీవో కార్యాలయంతో పాటు, ఆయా గ్రామపంచాయతీల్లోని నోటీస్ బోర్డుల్లో జాబితాను అంటించారు. అభ్యంతరాలుంటే లిఖిత పూర్వకంగా పంచాయతీ కార్యదర్శికి తెలియజేయాలని ఎంపీడీవో రాజశ్రీనివాస్ తెలిపారు.



కమ్మర్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో జాబితాను ప్రదర్శిస్తున్న సిబ్బంది

బాధ్యతల స్వీకరణ



నవీపేట: నవీపేట తహసీల్దార్‌గా వెంకట రమణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన డొంకేశ్వర్ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించారు. తహసీల్దార్‌ను డీటీ తెలంగ్‌రావ్‌తో పాటు సిబ్బంది సన్మానించారు.

రుద్రూర్ తహసీల్దార్‌గా తారాబాయి



రుద్రూర్: రుద్రూర్ తహసీల్దార్‌గా తారాబాయి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మెదక్ ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వర్తించిన తారాబాయి పదోన్నతిపై రుద్రూర్ వచ్చారు. నూతన తహసీల్దార్‌కు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఉప తహసీల్దార్ సురేందర్, ఎంఆర్‌ఐ నజీర్, తదితరులున్నారు.

కోటగిరి ఎంపీడీవోగా శ్రీనివాస్‌రెడ్డి ..



రుద్రూర్: కోటగిరి ఎంపీడీవోగా శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఖాళీగా ఉన్న ఎంపీడీవో పోస్టులను సూపరింటెంట్‌లతో భర్తీ చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సాలూర తహసీల్దార్‌గా శశిభూషణ్



బోధన్: సాలూర తహసీల్దార్‌గా శశిభూషణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు విధులు నిర్వర్తించిన తహసీల్దార్ రమేష్ ఆలూరు మండలానికి బదిలీపై వెళ్లారు. బోధన్ నుంచి బదిలీపై కొత్తగా ఇక్కడి వచ్చిన శశిభూషణ్‌కు బాధ్యతలు అప్పగించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



శిబిరంలో పాల్గొన్న సాలంపాడ్ క్యాంపు గ్రామస్తులు

బోధన్: సాలూర మండలంలోని సాలంపాడ్ క్యాంప్‌లో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్, లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ శాఖ కార్యదర్శి కుమ్మరి పోశెట్టి, ప్రతినిధులు సురాబత్తుని శ్రీనివాస్‌రావు, శైలజ, ఆవుల బాలకృష్ణారెడ్డి, హన్మంత్‌రావు, మాజీ ఎంపీటీసీ కె. వెంకట్రావ్, వైద్యుడు నేరేళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

దంత పరీక్షలు



దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వర్ని: జలాల్పూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు దంత పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. శీను నాయక్ డెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో 120 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	ఉత్సవం (తెలుగు) - 12.30, 6.30, భలే ఉన్నాడే (తెలుగు) - 3.30, 9.30
స్క్రీన్-2 –	ఎఆర్‌ఎం (3డీ తెలుగు)-12.50 7.05, 35 : చిన్నకథ కాదు (తెలుగు) - 4.00 10.15
స్క్రీన్-3 –	మత్తు వదలరా-2(తెలుగు)-12.15 3.15 6.15 9.15
స్క్రీన్-4 –	సరిపోదా శనివారం- 12.30, 6.40, 10.15, కళింగ(తెలుగు)-4.05

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాపషియన్) నిజామాబాద్

స్క్రీన్-1	35 చిన్నకథ(తెలుగు)-10.10 సరిపోదా శనివారం(తెలుగు)- 12.55, 7.15,10.25
స్క్రీన్-2	గ్రేటెస్ట్(తెలుగు)-10.00,7.10,10.35 35: చిన్నకథ(తెలుగు)-1.30,4.20
స్క్రీన్-3	గ్రేటెస్ట్(తెలుగు)-12.40 4.10 35 చిన్నకథ(తెలుగు)- 7.40 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	35-చిన్నకథ(తెలుగు)-12.30 సరిపోతు శనివారం -3.35,10.30 స్త్రీ-2(హిందీ)-7.10
స్క్రీన్-2	ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)- 10.30,2.15,6.00,9.45
స్క్రీన్-3	ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)-12.15 35-చిన్నకథ -4.00,7.05,10.10
స్క్రీన్ -4	స్త్రీ-2(హిందీ)-1.10 ,4.25,10.15 స్పీడ్-220(తెలుగు)-7.40
లలితామహాల్	సరిపోదా శనివారం(తెలుగు)
దేవి	ది గోట్(తెలుగు)
నటరాజ్	గబ్బర్‌సింగ్(తెలుగు)
విజయ్	చిన్నకథ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,400	వెండి (కిలో)	88,000
22 క్యారెట్స్	68,635		

– నిజామాబాద్ బిజినెస్